ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి
గురువారం | 6 | జూన్ | 2024 పేజీలు: 4

## పర్యావరణాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, జూన్ 05,( ప్రజా జ్యోతి ): పర్యావరణాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడలోని క్యాంపు కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రోజు రోజుకు వాతావరణం కాలుష్యం పెరిగిపోతుందని, సమతుల్యం దెబ్బతిని గ్లోబల్ వార్మింగ్ ఏర్పడుతుందని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ప్రతి ఒక్కరు మొక్కలను విరివిగా నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ అర్ బ్రదర్స్,నాయకులు పాల్గొన్నారు.

# రాజగోపాలునికి మంత్రి పదవా... టిపీసీసీ నా..!?



### కాంగ్రెస్ అధిష్టానం రాజగోపాల్ రెడ్డికి ఇచ్చిన మాట నిలుపుకుంటుందా?



### సీఎం రేవంత్ ఇంటికొచ్చి ఇచ్చిన హామీ నిలుస్తుందా!

### భువనగిరి ఎంపీని 2.22 వేల మెజారిటీతో గెలిపించిన రాజగోపాల్ రెడ్డి

### పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జిగా అంతా తానై ముందుకు నడిచిన వైనం

సంస్థాన్ నారాయణపురం, జూన్ 05, (ప్రజాజ్యోతి) : భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించిన భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఇప్పటికైనా మంత్రి పదవి లేదంటే టిపిసిసి పదవి అయినా వరిస్తుందా...? అని మునుగోడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని అంతా తానై భారీ మెజార్టీతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలిపించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని బిజెపి నుంచి కాంగ్రెస్ పార్టీలోకి కాంగ్రెస్ అధిష్టానం ఆహ్వానించింది. నీవు కాంగ్రెస్ లోకి వస్తే మరికొన్ని ఎమ్మెల్యే సీట్లు గెలుస్తామని నీకు మంత్రి పదవి సైతం ఇస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు కాంగ్రెస్లో చేరి తనతో పాటు పలువురు ఎమ్మెల్యేలను ..మిగతా 2లో

## ఆలయాల నిర్మాణంతో ఆధ్యాత్మికత

### ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి

2



## గ్రూప్-1 పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేపట్టండి

### పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతులు లేవు

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

2



# ఆలయాల నిర్మాణంతో ఆధ్యాత్మికత

**ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి**



హాలియా,జూన్5(ప్రజా జ్యోతి) : ఆలయాల నిర్మాణంతో గ్రామాలలో ఆధ్యాత్మికత వాతావరణం ఏర్పడుతుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.బుధవారం అనుముల మండల పరిధిలోని హజారి గూడెం గ్రామంలో మల్లికార్జున స్వామి దేవస్థానం నిర్మాణం చేపట్టి ప్రథమ సంవత్సర వార్షికోత్సవానికి గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు హాజరై ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జైవీర్ రెడ్డి మాట్లాడుతూ ధైనందిన జీవితంలో ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కాకూనూరి నారాయణ గౌడ్, మున్సిపల్ ఫోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు, కుందూరు రాజేందర్ రెడ్డి,రావుల శ్రీను, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం పర్యావరణ కార్యక్రమంపై అవగాహన



మోతె జూన్ 5 ( ప్రజా జ్యోతి ): బుధవారం ప్రపంచ పర్యావరణ డే ను పురస్కరించుకొని ఆయుష్ ఆరోగ్య మందిర్(ఎఎఎం)ను మండల పరిధిలోని నామవరం ఉప కేంద్రం నందు డా, నాగరాజు ఆదేశాల మేరకు సూపర్వైజర్ కమలమ్మ అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ప్రతి సంవత్సరం మొక్కలు నాటలని, ప్లాస్టిక్ వ్యర్థలు వాడకూడదనీ సూచించారు.మానవ జీవికి జంతు జీవలకు చెట్లు ఎంతో ఉపయోగకరమని,మానవ మనుగడకు మూలాధారమైన చెట్లను కాపాడుకోవాలని కోరారు.పక్షులకు,జంతు జీవవలకు జీవనాధారమైన చెట్లను పెంచాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి ప్రశాంతి, ఎంపి హెచ్ఎ ఫిమేల్,అలివేలు,రాధిక, ఆశాలు జానకమ్మ,ఆశా భేగం, తదితరులు పాల్గొన్నారు.



# రాజగోపాలునికి మంత్రి పదవా...

# టిపీసీసీ నా..!?

మొదటి పేజీ తరువాయి...

గెలిపించగలిగారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మంత్రి పదవి వస్తుందని ఎదురు చూసినా అప్పట్లో రాజగోపాల్ రెడ్డి సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి మంత్రి పదవి లభించడంతో రాజగోపాల్ రెడ్డికి నిరాశ మిగిలింది. రాష్ట్రంలో మరో ఆరుగురు మంత్రులను భర్తీ చేయాల్సి ఉన్న తాత్కాలికంగా వాటిని భర్తీ చేయకుండా వదిలేశారు. మలిదశ మంత్రివర్గ విస్తరణ సమయంలో మంత్రి పదవి వస్తుందని ఆశతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎదురుచూస్తూ వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు స్థానం నుంచి తన భార్య కోమటిరెడ్డి లక్ష్మినీ పోటీలో నిలబెట్టాలని యోచించారు. కానీ కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఒప్పించి టీపీసీసీ ఉపాధ్యక్షుడు అయినా చామల కిరణ్ కుమార్ రెడ్డికి టికెట్ ఇచ్చారు. ఆ సమయంలోనే సీఎం రేవంత్ రెడ్డి ఏకంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇంటికి వచ్చి తప్పనిసరిగా మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి కానీ లేదంటే టిపిసిసి అధ్యక్ష పదవి గాని ఇవ్వడానికి హామీ ఇచ్చినట్లుగా తెలుస్తుంది. అందువల్లనే రాజగోపాల్ రెడ్డి భువనగిరి పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసే యోచనను విరమించుకున్నట్లు ప్రచారం జరిగింది. భువనగిరి పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బుజస్కందాలపై బరువు బాధ్యతలను మోపారు. పార్లమెంటు కు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని నియమించారు. దీనితో భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాలికి బలపం కట్టుకొని విస్తృత ప్రచారం చేశారు. అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలను, కాంగ్రెస్ మిత్రపక్షమైన సిపిఐ పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేస్తూ సభలు, సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ని ఒక్కతాటిపైకి తీసుకువచ్చారు. నియోజకవర్గాలలో సైతం మెజార్టీ రావాలంటూ అంతర్గత పోటీలు పెట్టారు. ఎన్నికలకు ముందు టిఆర్ఎస్, బిజెపి ఇతర పార్టీల నుంచి నాయకులను కార్యకర్తలను పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీల నుంచి వస్తున్న సవాళ్లను ఎదుర్కొంటూ వారికి దీటుగా సమాధానాలు ఇస్తూ ముందుకు సాగారు. కార్యకర్తలకు నాయకులకు పరిచయం లేని చామల కిరణ్ కుమార్ రెడ్డిని వెంట తీసుకొని విస్తృత ప్రచారం కల్పించారు. ఎక్కడ అలసత్వం వహించకుండా పార్టీని ముందుకు నడిపించి భువనగిరి పార్లమెంటు స్థానం నుంచి 2 లక్షల 22 వేల కు పైగా ఓట్ల మెజార్టీని సాధించి రాజగోపాల్ రెడ్డి తన మాటను నిలబెట్టుకున్నారు. కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలను పాటించి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి లేదంటే పిసిసి అధ్యక్ష పదవి లో ఏదైనా ఒకటి ఇవ్వాలని మునుగోడు ప్రాంత కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరుతున్నారు. వెనుకబడిన మునుగోడు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఈ సమయంలోనే రాజగోపాల్ రెడ్డికి పదవి ఇవ్వడం సముచితమని ప్రజలు భావిస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందా లేదా అన్నది వేచి చూడాల్సిన అంశంగా మారింది.

## మునుగోడులో కాంగ్రెస్ కు ఓట్లు తగ్గినా మెజార్టీ పెరిగింది

గత అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓట్ల కంటే పార్లమెంటు ఎన్నికల్లో 11 వేల ఓట్లు తక్కువ వచ్చాయి. కానీ మెజార్టీ మాత్రం అసెంబ్లీ కంటే పార్లమెంట్ ఎన్నికల్లో 14 వేల ఓట్లకు పెరిగాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి 1,19వేల పైచిలుకు ఓట్లు రాగా 40 వేల మెజార్టీతో గెలుపొందారు. కానీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మునుగోడు నియోజకవర్గంలో 1 లక్ష 8 వేల పైచిలుకు ఓట్లు పోలయ్యాయి. కానీ కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ మాత్రం 54 వేలకు చేరుకున్నది. భువనగిరి పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీకి చామల కిరణ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గం తుంగతుర్తి లో 63 వేల ఓట్ల మెజారిటీ లభించగా, భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో అతి తక్కువగా పదివేల ఓట్ల మెజార్టీ మాత్రమే కాంగ్రెస్ కు లభించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మునుగోడు నియోజకవర్గం లో 79 వేల పైచిలుకు ఓట్లు రాగా, ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 35 వేల ఓట్లు మాత్రమే వచ్చాయి. బిజెపి పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 22 వేల ఓట్లు రాగా, ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో 55 వేల ఓట్లను సాధించగలిగారు. అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సాధించిన ఓట్ల నుంచి సగం ఓట్లు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి బదిలీ అయినట్లుగా స్పష్టమవుతున్నది.


# గ్రూప్-1 పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేపట్టండి

**పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతులు లేవు.**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**




సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 05 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో జూన్ 9న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష పారదర్శకంగా జరిగేలా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీఎస్పీఎస్సీ గ్రూప్ -1 పరీక్షా నిర్వహణ పై చీఫ్ సూపరింటిడెంట్లు,రూట్ అధికారులు,బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లు,ఫ్లయింగ్ స్కాడ్స్ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు,అదనపు కలెక్టర్ సి.హెచ్.ప్రియాంక,అదనపు ఎస్పీ ఎం.నాగేశ్వర రావుతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ,జూన్ 9వ తేదీ న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్ష ప్రశాంత వాతావరణంలో పకడ్బందిగా నిర్వహించాలని సూచించారు.పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని సూచించారు.అదేవిదంగా స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటిరియల్ తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. సూర్యాపేటలో ఏర్పాటు చేయనున్న 32 కేంద్రాల్లో 9725 మంది అభ్యర్థులు పరీక్షను రాయనున్నారని,అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యంగా నిరంతర విద్యుత్,త్రాగునీరు,టాయిలెట్స్ ఉండాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లో 10:15 తరువాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించవద్దని ఆదేశించారు.పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వాచ్,సెల్ ఫోన్,టాబ్స్,పెన్ డ్రైవ్ లు,పౌచ్ లు,రైటింగ్ ప్యాడ్స్ కాలిక్యులేటర్లు అలాగే బూట్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని సూచించారు.అలాగే ముక్యంగా మహిళలు ఆభరణాలు అలాగే మెహంది వలన పరీక్ష హాల్ లో బయో మెట్రిక్ క్యాప్చర్ చేయడం ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు.పరీక్ష రోజున విధుల్లో ఉన్న అధికారులు నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేయాలని,పరీక్షా సమయంలో చిన్న తప్పు జరిగిన కఠిన చర్యలు తీసుకోబడతాయని సిబ్బంది ఉదయం 8 గంటలకల్లా పరీక్ష కేంద్రం వద్దకు రావాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ స్టాల్ చేపట్టాలని,అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని అన్నారు.ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అదేవిదంగా ప్రశ్నాపత్రాలు ఎట్టి పరిస్థితిలో కూడా పరీక్షా ముగిసే వరకు బయటకు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.తదుపరి అదనపు ఎస్పీ నాగేశ్వర రావు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులను విధులు నిర్వహిస్తారని అలాగే అన్ని కేంద్రాలలో గస్తీ నిర్వహిస్తామని,ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్.పి.సి.ఈ.ఓ వి వి.అప్పారావు,డి.ఈ.ఓ అశోక్,యస్.వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్.కో ఆర్డినేటర్ డా"వెంకటేశమ్,పరీక్షల విభాగం పర్యవేక్షకులు పద్మ రావు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నైతిక విజయం ఇండియా కూటమిదే...
# దేశంలో పడిపోయిన మోడీ గ్రాఫ్

**విలేకరుల సమావేశంలో జూలకంటి**



మిర్యాలగూడ, జూన్ 05, (ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా మోడీ గ్రాఫ్ పడిపోయిందని, నైతికంగా ఇండియా కూటమి విజయం సాధించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో గతంలో బిజెపి మోడీ ప్రభుత్వానికి 303 సీట్లు ఉన్నాయని, ప్రస్తుతం 240 సీట్లకు పరిమితమైందని చెప్పారు. 63 సీట్లు బిజెపి కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇండియాకుటమిని ప్రజలు ఆదరించారని గతంలో కంటే ప్రస్తుతం మెరుగైన ఫలితాలు వచ్చాయని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం, మోడీ కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకొని విపక్షాలకు తీవ్ర ఇబ్బందులు గురిచేసిందని ఆరోపించారు. ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ సరిగా పనిచేయలేదని విపక్షాలు చేసిన ఫిర్యాదులపై స్పందించినట్లయితే ఇండియా కుటమికి మరిన్ని సీట్లు పెరిగేవని తెలిపారు. చంద్రబాబు, నితీష్ కుమార్లు ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, దేశ భవిష్యత్తు కాపాడేందుకు లౌకికవాదాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ ఇరువురు ఇండియా కూటమికి మద్దతు ఇస్తే బాగుంటుందని చెప్పారు. తెలంగాణలో బీజేపీ ఎన్నో ప్రయత్నాలు చేసిందని బిఆర్ఎస్ ఓట్లు బిజెపి క్రాస్ అయ్యాయని దాని ఫలితంగా ఎనిమిది స్థానాలు గెలుచుకుందన్నారు. దక్షిణ భారతదేశంలో నల్గొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డికి అత్యధిక మెజార్టీ లభించి అగ్రస్థానంలో నిలిచారని చెప్పారు. గెలిచిన ప్రజాప్రతినిధులు పార్టీలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. భువనగిరి పార్లమెంట్లో సిపిఎం ఒంటరిగా పోటీ చేసిందని, డబ్బులు ఖర్చు పెట్టకుండా పేద ప్రజల ఆదరభిమానులతో 28,730 సాధించుకోవడం జహంగీర్ నైతికంగా విజయం సాధించినట్లు చెప్పారు. సిపిఎంకు ఓటు వేసిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, వినోద్ నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు వాడపల్లి రమేష్, ముత్యాల లక్ష్మీ నారాయణ, కోటిరెడ్డి, డబ్బికార్ రఘు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణాన్ని మనం రక్షిస్తే పర్యావరణ మనల్ని రక్షిస్తుంది

కోదాడ టౌన్ జూన్ 6 ( ప్రజా జ్యోతి) : పర్యావరణాన్ని మనం రక్షిస్తే పర్యావరణం మనల్ని రక్షిస్తుందని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ ఎన్ శ్యాంసుందర్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సిహెచ్. సత్యనారాయణ లు అన్నారు. బుధ వారం కోదాడ కోర్టు ఆవరణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటి మాట్లాడారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని వాటిని పరి రక్షించి వాతావరణ సమతుల్యతను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు మంద వెంకటేశ్వర్లు, హేమలత, దొడ్డ శ్రీధర్, సామా నవీన్ కుమార్, ఎస్.కె నాగుల్ పాషా, ధనలక్ష్మి




సీనియర్ న్యాయవాదులు బండి వీరభద్రం, సుదర్శన్ రావు, తాటి మురళి, సుల్తాన్ నాగరాజు, శరత్ కుమార్, కోర్టు సూపర్డెంట్ మహమ్మద్ సోహెల్ మండల లీగల్ సెల్ సభ్యులు అనిత, జి మౌనిక, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి : చినుకని యువరాజు




చౌటుప్పల్ జూన్ 5 ( ప్రజా జ్యోతి ) ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని బివిపి సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి లో భారత్ వికాస్ పరిషత్ కొమరంభీమ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా చినుకని యువరాజు మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే విధిగా ప్రతి పౌరుడు మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. రాబోయే సమాజాన్ని కాపాడటంలో మనమంతా భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమం లో బివిపి సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు, భారత్ వికాస్ పరిషత్ బ్రాంచ్ అధ్యక్షుడు చీకురి వెంకటేష్, కార్యదర్శి నేదనూరి గణేష్, రాచమల్ల వెంకన్న, శ్రీశైలం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అడ్డగూడూరు మండల కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

అడ్డ గూడూరు జూన్ 5 ప్రజా జ్యోతి న్యూస్ ః: ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అడ్డగూడూరు మండల కేంద్రంలో బీరప్ప దేవాలయం వద్ద అడ్డగూడూరు ఎంపీడీవో శంకరయ్య మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటలున్నారు, ఈ కార్యక్రమంలో ఏపీవో రవీందర్, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, ఈజీఎస్ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జాన్ తండాలో బీఆర్ఎస్‌కి 49 ఓట్ల లీడింగ్

నాంపల్లి, జూన్,05(ప్రజా జ్యోతి):మే13న జరిగిన భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో నాంపల్లి మండలం జాన్ తండ గ్రామంలో బీజేపి ,కాంగ్రెస్, సీపీఎం పార్టీల కంటే బీఆర్ఎస్ పార్టీకి బూత్ నంబర్ 264లో 49 ఓట్లు లీడింగ్ వచ్చినట్లు ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు, బీఆర్ఎస్ మండల నాయకులు సభావత్ సర్దార్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. జాన్ తండా గ్రామం ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీపై ఎవరు ఎన్ని నిందలు వేసిన పట్టించుకోవాల్సిన అవసరం లేదని, బీఆర్ఎస్ పార్టీ మా ఎజెండా అని అన్నారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఎండలను సైతం లెక్కచేయకుండా పార్టీ కోసం పనిచేసిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.



## శ్రీ సోమనాథ క్షేత్రంలో.. మహా మృత్యుంజయ యజ్ఞం

చౌటుప్పల్ జూన్ 5 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ లో గల శ్రీ సోమనాథ క్షేత్రంలో మసాశివరాత్రిని పురస్కరించుకొని బుధవారం ఆకాండ మహా మృత్యుంజయ యజ్ఞం వేద పండితుల చేత నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ సందగల్ల విజయ-సతీష్, బోడిగే అరుణ -బాలకృష్ణ, క్షేత్ర కమిటీ భక్తులు బడుగు నరసింహ, డాక్టర్ వేముల నరసింహ, సుభాష్, గట్టు ప్రభాకర్, ఈశ్వరయ్య, కృష్ణమూర్తి, రవీందర్, గణేష్, సులోచన, యమున, అమృతమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత : పంచాయతీ కార్యదర్శి రమాదేవి



చౌటుప్పల్ జూన్ 5( ప్రజా జ్యోతి ) పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని కొయ్యలగూడెం పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం కొయ్యలగూడెం లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీలతో కలిసి ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి మాట్లాడుతూ..మొక్కలను నాటడంతోపాటు వాటిని సంరక్షించే బాధ్యతను ప్రజలు తీసుకోవాలన్నారు. గ్రామంలో ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. పర్యావరణాన్ని రక్షిస్తేనే ఆ పర్యావరణం మనల్ని రక్షిస్తుందని ప్రజలకు సూచించారు. పర్యావరణాన్ని చెడగొట్టే విధంగా చెట్లు కొట్టవద్దని కోరారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మహాత్మా గాంధీ ఉపాధి హామీ కూలీలు, కారోబార్ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# జీవకోటి మనుగడకు ఆధారం పర్యావరణం



హుజూర్ నగర్ జూన్ 05 (ప్రజా జ్యోతి): సమస్త జీవకోటి మనుగడకు పర్యావరణం ఎంతో దోహదం పడుతుందని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ అన్నారు. బుధవారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ప్రాంగణంలో ఆయన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ తో కలిసి మొక్కలు నాటి అనంతరం మాట్లాడారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోకపోతే జీవకోటి మనుగడ అసాధ్యమన్నారు. ప్రతి పౌరుడు తమ ఇంటి పరిసరాలలో కనీసం ఒక్క చెట్టునైన నాటి దాన్ని పెంచటానికి ప్రయత్నించాలని కోరారు. తద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొంతమంది తమ స్వార్థంతో అడవులను నరికి వేయడం చెరువులను వాగులు వంకలను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న కారణంగా పర్యావరణానికి తీవ విఘాతం ఏర్పడి అనేక దుష్ఫలితాలు కలుగుతున్నాయన్నారు. అటువంటి చర్యలను నియంత్రించాల్సిన అవసరం పౌరులందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎం.ఎస్. రాఘవరావు, మునగపాటి గోపీనాథ్, జుట్టు కొండ సత్యనారాయణ, దాసరి మోహన్, మండల న్యాయ సేవా సంస్థ సిబ్బంది శ్యాం కుమార్, సుశీల, జూనియర్, సీనియర్, ఫోన్ చేసి కోర్టుల మరియు అదనపు జిల్లా కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

చిలుకూరు జూన్ 5 (ప్రజా జ్యోతి): చిలుకూరు పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని ఎంపీడీవో గిరిబాబు అన్నారు. పర్యావరణ దినోత్సవ సందర్భంగా చిలుకూరులో బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి షరీఫ్ ఉద్దీన్, ఏపీవో నిర్మల, టి ఏ స్రవంతి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నాంపల్లి, జూన్ ,06(ప్రజా జ్యోతి):మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన వంగూరు యాదయ్య ఆకస్మిక మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు రఘుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిపి పూల వెంకటయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, చంద్రారెడ్డి, లింగా రెడ్డి, మేకల కొండలు, బట్టు శ్రీను, వంగూరి చంద్రయ, శ్రీను, మేకల రాములు, మద్ది రమేష్, కాశిపాక రవి, రాజమేని నరసింహ, కొత్ర వెంకన్న, సత్తయ్య, తదితరులు పాల్గోన్నారు.

## ఎంపీ ఎన్నికల స్ఫూర్తితో సర్పంచ్,ఎంపీపీ, జడ్పీటీసీ ఎన్నికలలో సత్తాచాటుతాం

**బీజేపీ మండల ఉపాధ్యక్షుడు వీరబాబు**

**గతం లో బీజేపీ కి ఏజెంట్ లేని గ్రామం లో నేడు ట్రిపుల్ డిజిట్ ఓట్లు**




నడిగూడెం,జూన్5, ప్రజా జ్యోతి: లోక్ సభ ఎన్నికల పలితాల నేపథ్యంలో తెలంగాణలో బీజేపీ కి ఆదరణ పెరిగిందని మండల బీజేపీ ఉపాధ్యక్షుడు బండారు వీరబాబు బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...17 స్థానాల్లో 8 చోట్ల బీజేపీ అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో తెలంగాణ లో బీజేపీ కి ప్రజల నుండి మంచి ఆదరణ ఉన్నదని మరో సారి స్పష్టమైందని అన్నారు. దేశంలో బీజేపీ 3వ సారి అధికారాన్ని చేపట్టబోతుందని అన్నారు.మండలం లోని రామాపురం గ్రామం లో బీజేపీ కి ఏజెంట్ లేని స్థాయి నుండి ఈరోజు త్రిపుల్ డిజిట్ ఓట్లు సాధించే స్థాయికి ఎదిగిందని ఆయన తెలిపారు. ఈ ఎంపి ఎన్నికలు ఇచ్చిన స్ఫూర్తి తో, పార్టీ రాష్ట్ర నాయకురాలు కవిత అమరేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సతీష్ ఆదేశాల మేరకు పని చేస్తూ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల లో సత్తాచాటుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.గ్రామాలలో బీజేపీ బలోపేతం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

## ఫోన్ రికవరీ చేసి ఇచ్చిన కోదాడ టౌన్ సిఐ రాము



కోదాడ టౌన్ జూన్ 5 (ప్రజా జ్యోతి): కోదాడ మండలం తొగర్రాయి గ్రామానికి చెందినటువంటి అమరబోయిన యాదగిరి ఆటోలోతొగర్రాయి గ్రామం నుండి పని నిమిత్తం కోదాడ వస్తుండగా సెల్ఫోన్ పోయింది పోయి కూడా సుమారు పది నెలలు అవుతుంది పోలీస్ స్టేషన్లో కేసు కూడా పెట్టారు. ఈరోజు ఫోన్ రికవరీ చేసి ఇచ్చినటువంటి కోదాడ టౌన్ సిఐ రాము కి మరియు పోలీస్ సిబ్బందికి అమరబోయిన యాదగిరి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## ద్విచక్ర వాహనంపై నుండి పడిన వ్యక్తి మృతి



అనంతగిరి జూన్5( ప్రజా జ్యోతి): ద్విచక్ర వాహనం పై నుండి పడిన వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... వాయిలసింగారం గ్రామానికి చెందిన కలకొండ సత్యం వయస్సు 48 సంవత్సరాలు, వృత్తిరీత్యా కోదాడలో ద్వారకా రెస్టారెంట్ లో పని చేస్తున్నట్లు తెలిపారు. రోజు మాదిరిగానే పని ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో తన ద్విచక్ర వాహనానమైన ఏపీ-24 ఏబి-0787 మార్గమధ్యంలో వెంకట్రాంపురం గ్రామ శివారులో డంపింగ్ యార్డ్ సమీపంలో వాహనం పై నుండి ప్రమాదవశాత్తు జారీ పడిపోయినట్లు తెలిపారు. కింద పడి తలకు బలమైన దెబ్బ తగలడంతో సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య కలకొండ సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయనున్నట్లు మండల ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## తెలుగుదేశం శ్రేణుల సంబరాలు

నాంపల్లి,జూన్,04(ప్రజాజ్యోతి):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బుధవారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు అఖండ విజయం సాధించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షురాలు మొగుదాల పార్వతమ్మ ఆధ్వర్యంలో డిజె సప్పులతో ఆటపాటలతో, బాణాసంచా కాల్చి ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంగి మహేష్, టిఎంసి రాష్ట్ర నాయకులు కొలను వేణుగోపాల్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు దానబోయిన నరేష్, మండల ఉపాధ్యక్షులు మేకల యాదగిరి, దానబోయిన వెంకటయ్య, సురేష్, రాములు, యాదగిరి , తదితరులు పాల్గొన్నారు




## నీట్ ఫలితాలలో సత్తా చాటిన టైం స్కూల్ విద్యార్థులు

హాలియా,జూన్5(ప్రజా జ్యోతి) : దేశవ్యాప్తంగా మంగళవారం ప్రకటించిన 2024 నీట్ ఫలితాలలో హాలియా పట్టణానికి చెందిన టైం స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. నీట్ ఫలితాలలో నెమలి గీతాంజలి 525/720 ఆంగోత్ శ్రీకాంత్ 513/720 మార్కులు సాధించి ఎంబీబీఎస్ కు ఎంపికైనారు.నీట్ ఫలితాలలో సత్తా చాటి ఎంబీబీఎస్ కు ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు డైరెక్టర్ నులక రవీందర్ రెడ్డి,మంద నర్సిరెడ్డి,మంద నరేందర్ రెడ్డి,ప్రిన్సిపల్ కత్తి కోటిరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

